




కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు: మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమం గురువారం నాటికి 17 రోజుకు చేరుకుంది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గత 15 రోజుల సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని ఆందోళనకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘీభావం తెలిపింది. మున్సిపల్ కార్మికుల దీక్షా శిబిరం వద్దకు వచ్చిన ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి డి. రమణయ్య మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 17 రోజుల నుండి ఆందోళన చేస్తున్న అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అధికారులు స్పందించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వీరి చేసే ఆందోళనకు ఎస్డబ్ల్యుఎఫ్ నుండి పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు.నాయకులు కె పెంచల నరసయ్య, కత్తి శ్రీనివాసులు, ఎం సుధాకర్, కోటేశ్వరరావు, శివాజీ, సుబ్రహ్మణ్యం, జై రామయ్య, శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాతమ్మ, దేశ మూర్తి, అశోక్, మనోజ్, సునీలు, వజ్రమ్మ, కామాక్షమ్మ, కొండమ్మ, రమాదేవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

రొయ్య కుయ్యో..మొర్రో..!

రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 పేరుతో జిల్లాలో ఆర్థికాభివృద్ధి సాధించాలని, అన్ని రంగాల్లో పురోగతి ముందుకు వెళ్లాలని కలలు కంటుంది...అందుకు అనుగుణంగా అనేక ప్రణాళికలు సిద్ధం చేస్తుంది..ఒకప్పుడు జిల్లాలో ఆక్వాసాగులో అగ్రగామిగా నిలిచింది. ఎగుమతులతో ఎందరో రైతులు, మత్స్యకారులు జీవితాలను మార్చిన రొయ్య ఇప్పుడు కుయ్యో..మొర్రో.. అంటుంది. ఓ వైపు ఆక్వా సాగులో సీడ్, ఫీడ్‌లో వచ్చిన ఇబ్బందులతో సాగు 20 శాతానికి పడిపోయింది.. ఇప్పుడు అమెరికా ఆంక్షలతో ఎగుమతులు ముందుకు సాగడం లేదు.. చేపలకు మంచి గిరాకీ ఉన్నప్పటికీ ఇక్కడా కొందరు మాఫీయాగా మారిపోయారు. మత్స్యకారులకు వేట లేక, సాగక అనేక మంది కొత్త పనులు చూసుకుంటున్నారు..ప్రభుత్వం కొంత ఆర్థిక భరోసా కల్పిస్తోన్న వారి జీవితాల్లో పెద్దగా మార్పు కనిపించడంలేదు. నేడు అంతర్జాతీయ మత్స్యకారుల దినోవత్సవం..

- ◆చేపకు సాగు కష్టం..
- ◆ఆంక్షలతో ఎగుమతుల గుబులు
- ◆నేడు అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాకు 110 కిలో మీటర్ల సముద్ర తీరం ఉంది. ఒకప్పుడు సముద్రంపై మత్స్యకారుల జీవనం సాగేది.కృష్ణపట్నం పోర్టు వచ్చిన తర్వాత వేట దెబ్బతింది. అనేక మత్స్యకాలనీలకు వేట లేకుండా పోయింది. ఇప్పుడు రామాయపట్నం పోర్టు వస్తుంది. సముద్ర తీరంపై ఆధారపడి జీవించే మత్స్యకారులకు జీవనం సాహసంగానే కనిపిస్తోంది.పోర్టు కారణంగా కిలో మీటర్ల పొడవునా మత్స్య సంపద కనిపించడం లేదు. ప్రభుత్వం కొంత నగదు చెల్లిస్తోంది. ఒకప్పుడు నెల్లూరు రొయ్యకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండేది. స్కాంఫీ, టైగర్, వెనామీ రొయ్యల సాగుకు కేంద్రంగా మారింది. సముద్ర తీరంతోపాటు , అనేక చోట్ల 25 సంవత్సరాల క్రితం 2 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు సాగేది.నకిలీ సీడ్, ఫీడ్‌తో ఈ రంగం దెబ్బతింది. . సిరులు పండించిన ఆక్వా సాగు ఇప్పుడు వెల వెల బోతోంది. అనేక మంది నష్టాలు చూసి ఈ రంగం నుంచి వెళ్లిపోయారు. అక్కడక్కడా మాత్రమే ఆక్వా సాగు జరుగుతోంది. అధికారిక లెక్కల ప్రకారం ప్రస్తుతం ఆక్వా సాగు కేవలం 39,462 ఎకరాల్లో మాత్రమే జరుగుతోంది. కావలిలో 5,740 ఎకరాలు, కోవూరులో 17,579 ఎకరాలు, కొడవలూరు 1,131, నెల్లూరు రూరల్ 608, సర్వేపల్లిలో 12,683, వెంకటగిరిలో 22, ఆత్మకూరులో 1,697 ఎకరాల్లో మాత్రమే ఆక్వా సాగు జరుగుతోంది. సముద్ర నీటి ద్వార 23,245 ఎకరాలు, మంచి నీటి ద్వార 16,217 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఈ రంగం నుంచి అనేక మంది వెనక్కి వెళ్లిపోయారు. ఇప్పుడు సాగు చేస్తున్న అమెరికా ఆంక్షలతో ఎగుమతులు ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో ఆక్వా ధరలు భారీగా తగ్గిపోతున్నాయి. ఇక్కడ పనిచేసే మత్స్యకారులకు ఇబ్బందినే చెప్పాలి.

చేపల వేట మాఫియాదే..!

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ కోసం కొంత నిధులు ఖర్చు చేస్తున్నా వారు ఆర్థికాభివృద్ధికి అవసరమైన పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందనే విమర్శలున్నాయి. సోమశిల, కండలేరు, జలాశయాలతోపాటు అనేక చోట్ల మాఫియా రాజ్యమేలుతోంది. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో సుమారు 280 చెరువులు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉన్నాయి. ఇందులో 230 లీజుకు ఇవ్వగా, 43 ఇవ్వాల్సి ఉంది. ఇక్కడ మత్స్యకార సొసైటీలు లీజు తీసుకొని, అందరూ వేట సాగించాల్సి ఉంటుంది. ఇక్కడ కొందరు వ్యక్తులు మాత్రమే మాఫియా సాగిస్తున్నారు. కండలేరు, సోమశిల, జలాశయాల్లోనూ కొందరు వ్యక్తుల హవా సాగుతోంది. మత్స్యకారులకు ప్రత్యేకంగా ప్రయోజనం కలగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం "మత్స్యకారుల 'సేవ" పథకం పేరుతో గతంలో ప్రతేడాది మత్స్యకారులకు రూ.10 వేలు నగదు ఇస్తుండగా దానిని ప్రస్తుతం రూ.20 వేలు ఇస్తున్నారు. 2022-23 సంవత్సరంలో 10,689 మంది మత్స్యకారులకు రూ.10.68 కోట్లు పంపిణీ చేయగా, 2025-26 సంవత్సరంలో 11449 మందికి రూ. 22.89 కోట్లు పంపిణీ చేశారు. మత్స్యకారులు తాత్కాలిక ప్రభుత్వ సాయం కోరుకోవడం లేదు. వారి జీవనోపాధి మెరుగు పడడానికి సముద్రపు వేట, ప్రాజెక్టుల్లోని చేపలను వేట చేయడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని కోరుతున్నారు. నేడు అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సభలు పెట్టి ఉపన్యాసాలు కాకుండా వారి జీవితాల్లో వెలుగు నింపేలా చూడాలని కోరుతున్నారు.



బాలల హక్కులను కాపాడాలి

ప్రజాశక్తి -నెల్లూరు : బాలలు దేశానికి విలువైన సంపద అని స్త్రీ శిశు సంక్షేమ సాధికారిక అధికారిణి బి.హేనా సుజన అన్నారు. గురువారం స్థానిక దర్గామిట్ట సమీపంలోని జడ్పి హైస్కూల్‌లో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.డిడి సోషల్ వెల్ఫేర్ శోభారాణి ,బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ టి మాధవి జిల్లా బాలల సంరక్షణ అధికారి .బి సురేష్ లేబర్ డిపార్ట్మెంట్ నుండి .వెంకటేశ్వర్లు ఏహెచ్‌టియు నుంచి ఏఎస్ఐ.సతీష్ , సిజెడబ్ల్యుఎస్ ఎన్‌జిఒ డైరెక్టర్ శ్రీనివాసరావు ఉన్నారు.

సహకార సంఘాలు బలోపేతం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

సహకార సంఘాల సభ్యుల మధ్య మంచి అవగాహన ఉన్నప్పుడే సహకార సంఘాను బలోపేతం చేసి, వాటి ద్వారా ప్రజలకు మెరుగైన స్థాయిలో సేవలందించొచ్చని కలెక్టర్ హిమాన్షు శుక్లా అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు-2025 ముగింపు సందర్భంగా సహకార శాఖ ఆధ్వర్యంలో తిక్కన ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ సహకార సంఘాలు వారి సభ్యుల మధ్య సరి అయినా అవగాహనతో సేవా దక్పథం తో పాటు ఆ ప్రాంత సమస్య గుర్తించి దాని పరిష్కారానికి కషి చేయాలన్నారు. అప్పుడే సొసైటీలు బలోపేతం అవుతాయన్నారు. సహకార సంఘాలలో వ్యక్తిగత అభిప్రాయాలకు తావు ఇవ్వకుండా అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలన్నారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక సమస్య ఉంటుందని ప్రాంతాలను బట్టి సహకార సంఘాలు సమస్యల పరిష్కారానికి కషి చేసి ప్రజలకు మేలు చేయాలన్నారు. కేరళ రాష్ట్రం పేదరిక రహిత రాష్ట్రంగా గుర్తించడానికి కారణం సహకార సంఘాలు పనితీరే నిదర్శనమన్నారు.డిసిసిబి సీఈఓలు, డివిజనల్ అధికారులు, సహకార సంఘాల ప్రెసిడెంట్లు హాజరయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన కొన్నేళ్ల నుంచి అమలు కాని సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలోని జిల్లా లేబర్ కమిషనర్ (డిసిఎల్) కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మికులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తొలుత నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి డిసిఎల్ కార్యాలయం వరకు భవన నిర్మాణ రంగం కార్మికులు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లా లేబర్ కమీషనర్ కార్యాలయ ఎదుట ఆందోళన చేపట్టి అనంతరం తమ సమస్యలను లేబర్ కమీషనర్‌కు వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయం నుంచి తమ రంగానికి సంబంధించిన ఎటువంటి సంక్షేమ పథకం అమలుకు నోచుకోలేదన్నారు. ఏడేళ్ల కాలం నుంచి భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పలు క్లైయిమ్‌లు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. సుమారుగా 6 వేలకు పైగా క్లైయిమ్‌లున్నాయన్నారు. అంతే కాకుండా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సమయంలో ప్రమాదానికి గురై వికలాంగులైన అనేక మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారు వేల సంఖ్యలో ఉన్నారన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 15వ తేదిన రాష్ట్ర లేబర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించిన సమయంలో అధికారులు తమకు చేసిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్ శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ అధ్యక్షులు పెంచలయ్యలు మాట్లాడుతూ దేశంలో మిగిలిన అన్ని రాష్ట్రాలల్లో భవన నిర్మాణ రంగం కార్మికులకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో ప్రచార సభల్లో తాము రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ రంగం కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఆ దిశగా ఆలోచన చేయ కపోవడం దుర్మార్గమన్నారు.వెంటనే కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సంపూర్ణమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కమిటీ కార్యదర్శి ఖలీల్ బాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాన్‌భాషా పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు



19 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-కోవూరు : ఇటు ప్రభుత్వం ఎన్ని కట్టడిలు చేస్తున్నా ప్రత్యేకంగా ఈగల్ టీమ్ ఏర్పాటు చేసినా గంజాయి మాత్రం యథేచ్ఛగా రవాణా అవుతూనే ఉంది. తాజాగా మధురైకి చెందిన మణి మేఘలా అనే మహిళ 19 కిలోల గంజాయి అక్రమంగా తరలిస్తూ గురువారం కోవూరు ఎక్సైజ్ అధికారులకు దొరికిన సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది. జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు..కోవూరు ఎక్సైజ్ సిఐ కిషోర్, ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఇనమడుగు సెంటర్లో ఉండగా.. ఓ మహిళ బ్లూ సూట్‌కేసు పట్టుకుని అనుమానంగా కనిపించింది. ఈ మేరకు ఆమెను ప్రశ్నించగా సూట్ కేసులో గంజాయి ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆమెను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓడిస్సాలోని రాయఘడ్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఈ గంజాయిని తీసుకుని మధురై పరిసరాల్లో అమ్మడానికి తీసుకెళ్తున్నట్లు ఈ సందర్భంగా విచారణలో తెలిపిందన్నారు. ఈ సూట్ కేసులో మొత్తం 5 ప్యాకెట్లు గంజాయి ఉందన్నారు. 19 కిలోల గంజాయిని చేసి ఆమెపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా గంజాయి, అక్రమ మద్యం షాపులు, నిషేదిత పదార్థాలు ఉంటే 9440902524 అనే నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి వంటి నిషేదిత పదార్థాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇవి సేవిస్తూ ఇటు ఆరోగ్యానికి, అటు సమాజానికి తీవ్రమైన హాని చేస్తాయన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు : స్థానిక అభ్యుదయ పాఠశాల ఆవరణలో నిరుపేద కుటుంబాల వారికి 20 కేజీలు బియ్యం, మహిళలకు చీరలు, వృద్ధులకు దుస్తులు గుడ్లూరులోని మెయిన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఉన్న భవిత విద్యాలయంలో చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు దాత అజయ్ బాబు ఆయన కుమారుడు జ్ఞాపకార్థం కోసం యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు పేరుతో దివ్యాంగ విద్యార్థిని విద్యార్థుల బడుగు బలహీన వర్గాల వారికి ఉచితంగా బియ్యము దుస్తులు పంపిణీ చేయడం గ్రామస్తులు అభినందించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



సేవా పురస్కారం అందజేత

ప్రజాశక్తి -సైదాపురం : అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగ 72వ భారత సహకారవారోత్సవాలు 2025లో ముగింపులో భాగంగా మండల సహకార సంఘం ఛైర్మన్ సుబ్రమణ్యం నాయుడు, శ్రీనివాసులు,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతులు మీదుగా ఉత్తమ సేవా పతకం అందుకున్నారు మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.



కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- ఉలవపాడు : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మండల వైసిపి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఉలవపాడు వైసిపి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర నాయకులు వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జమ్ము మాదవ , వెలిచెర్ల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజిల్, మండల నాయుకులు మానం సుబ్బారావు, సన్నెబోయిన సుధాకర్, కొత్తా రమణారెడ్డి, డి తిరుపాలు ,దాసరి రాము, కొటు మురళి, వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. అత్యవసరంగా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఎస్‌పి డాక్టర్ అజిత వేజండ్ల వివరించారు. ఎఎస్పీ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ రామకష్ణ ప్రసాద్, డిటిసి చందర్, ఎన్‌హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, ఆత్మకూరు ఆర్‌డివో పావని, ట్రాఫిక్, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్‌పి అజిత వేజండ్ల

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం ఈ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించబడింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిధులు గా మాజీ ఎంఎల్‌సి భూదాటి రాధాయ్య , క్రెడాయి చైర్మన్ డి. రామకష్ణ , జిల్లా సైన్స్ వేదిక అధ్యక్షులు ఎం. సతీష్ కుమార్ హాజరై గడిచిన వారం రోజుల నుంచి నిర్వహించిన వివిధ విజ్ఞాన దాయక పోటీలలో విజేతలయిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ జిల్లా లోని అరవై ఒక్క శాఖా గ్రంథాలయాలు గ్రామీణ గ్రంథాలయాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించామన్నారు. ఈ వారోత్సవాలల్లో వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా హాజరైయ్యారన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లడం ఒక అలవాటుగా మార్చుకొన్నప్పుడు పోటీ పరీక్షలలో విజేతలు కావడం సులువు అవుతుందన్నారు. అనంతరం మాజీ ఎంఎల్‌సి రాధయ్య జిల్లా కేంద్ర గ్రంథాలయానికి యాభై పుస్తకాలు బహుకరించారు. స్థానిక గ్రంథాలయ సిబ్బంది మంజుల, ఈశ్వరమ్మ, సుజాత, మంజులత, ప్రసాద్, కష్ణయ్య, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 7 వ రోజు వారోత్సవాలు ముగింపు సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు ముఖ్య అతిథులుగా జడ్పీహెచ్ హెచ్ఎం ఎం నరసింహమూర్తి , రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దండోరా దాసు, రిటైర్డ్ హెడ్మాస్టర్ జి వెంకట శేషగిరిరావు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథపాలకురాలు పి నాగరాజుని పాల్గోన్నారు.

గ్రంథపాలకుడి నిర్వాకం..

ఆకలితో అల్లాడిన విద్యార్థులు

ప్రజాశక్తి -గుడ్లూరు

గ్రంథ పాలకుడు నిర్వాకంతో విద్యార్థులు ఆకలికి తాళలేక అల్లాడిన ఘటన గుడ్లూరు గ్రంథాలయంలో గురువారం చోటుచేసుకుంది గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా అది .కారులను కార్యక్ర మానికి ఆహ్వానించారు. అయితే పాఠకులు ఎవరు రాకపోవడంతో ఓ ప్రయివేటు ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి స్కూలు విద్యార్థులని గ్రంథాలయానికి పిలిపించారు. కార్యక్రమం ఎట్టకేలకు ప్రారంభించారు. మధ్యాహ్నం 1.00 గంట దాటిన విద్యార్థులకను స్కూలుకి తిరిగి పంపించకపోవడంతో పలువురు చిన్నారులు ఆకలితో అల్లాడారు. కొందరు తల్లిదండ్రులు విద్యార్థుల కోసం ఇంటి దగ్గర నుంచి తీసుకొచ్చారు. స్కూల్లో విద్యార్థులు లేకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయులను నిలదీశారు. విద్యార్థులందరిని గ్రంథ పాలుడు తీసుకెళ్లి పంపించలేదని చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాలు గురించి ప్రసంగించటానికి వచ్చిన అధికారులు ప్రసంగం పూర్తి కాలేదని పూర్తి కాలేదని, ప్రసంగం పూర్తయిన వెంటనే పంపిస్తామని చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఎట్టకేలకు విద్యార్థులను పాఠశాలకు పంపించారు.ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులపై మండిపడ్డారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకి సరిదిచెప్పారు.



మూతపడ్డ ఎటిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులో వేలాదిమంది ఖాతాదారులకి నిలయంగా ఉన్న కెనరా బ్యాంకు దగ్గర ఎటిఎం కేంద్రం మూతబడి మూడు నెలలు దాటిపోయింది. దీంతో ఆ బ్యాంకు ఖాతాదారులు అవస్థలు పడుతున్నారు.నగదు లావాదేవీలు కోసం బ్యాంకులో నిరంతరం రద్దీగా ఉండడంతో నగదు విత్ డ్రా చేసుకోవడానికి ఎటిఎం కేంద్రం పై ఆధారపడి అవసరాలు తీర్చుకుంటున్న ఖాతాదారులకు అది మూతపడటతో గుడ్లూరు నుంచి కందుకూరు, కావలికి 20 నుంచి 27 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. దీంతో సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ఎటిఎం కేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.


మూతపడ్డ ఎటిఎం

ఎన్‌కౌంటర్లపై విచారణ జరపాలి

ఒ.పి.డి.ఆర్ డిమాండ్

ప్రజాశక్తి - డెస్క్ : మావోయిస్టు నేతలపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీమ్ కోర్టు న్యాయ విచారణ చేపట్టాలని ఓ.పి.డి.ఆర్. జిల్లా కమిటీ అధ్యక్షులు జక్కా సుబ్రమణ్యం, కార్యదర్శి ఆర్. శివశంకర్ కోరారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్‌కౌంటర్లు అన్నీ ప్రభుత్వ హత్యలేనని వారు పేర్కొన్నారు. మావోయిస్టులపై జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను ఖండిస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టులపై ప్రభుత్వం చేస్తున్న చర్యలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేవిధంగా ఉన్నాయన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడులోని మనగ్రోమోర్ సెంటర్, కరేడు గ్రామం లోని ఎరువుల దుకాణం లను గురువారం మండల వ్యవసాయాధికారి డి. విజయకుమార్ తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో పలు రకాల ఎరువుల నమూనాలను తీసుకొని నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ కోసం ప్రయోగశాలకు పంపించారు. ఎరువుల్లో కల్తీ జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.


పేదల సొంతింటి కల నిజం చేస్తున్నాం..!

ప్రజాశక్తి-కందుకూరు : పేదల సొంతింటి కలలు నిజం చేయటంలో భాగంగా కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేస్తోందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలో 417 మందికి ప్రభుత్వం తరపున ఇళ్లు మంజూరు కాగా, అందుకు సంబంధించిన సాంక్షన్ ఉత్తర్వులను ఎంఎల్ఎ లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని బందావనం, కోటారెడ్డి నగర్ 1,2 సచివాలయాల పరిధిలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు హాజం య్యారు. మున్సిపల్ కమిషనర్ కె అనూష, హౌసింగ్ ఈఈ మాధవరావు, డి ఈ నారాయణ, తహసిల్దార్ లావణ్యతో కలిసి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో పేదల కోసం టిడ్కో ఇళ్లను కట్టించిన సంగతిని గుర్తు చేశారు. కందుకూరు పట్టణంలో 1400 కుటుంబాలు, టిడ్కో ఇళ్లల్లో కాపురం ఉంటున్నారని చెప్పారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కనీసం 10శాతం పనులు పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. హౌసింగ్ ఏ.ఈ ఇంటూరి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాస్ రావు, కంద్రా మాల్యాద్రి ఉన్నారు.


ఇళ్ల లబ్ధిదారులకి మంజూరు ఉత్తర్వులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

'పరిటాల' మృతి

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణం సింహాద్రి నగర్ నివాసి పరిటాల మాధవరావు(45) అనారోగ్య కారణంతో గురువారం మృతిచెందాడు. వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన పరిటాల మాధవరావు గత కొన్నేళ్లుగా కందుకూరులో నివాస ముంటున్నాడు. అనారోగ్యంతో ఒంగోలు ఆస్పత్రిలో చిత్సచేయించుకుంటూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. పరిటాల మాధవరావు ప్రముఖ కాంట్రాక్టర్ చిడిపోతు సురేష్‌కి స్వయాన బావ. మాధవరావు భౌతికకాయాన్ని కందుకూరులోని వారి స్వగ్రహానికి తీసుకొచ్చారు. కాంట్రాక్టర్ సురేష్ కందకూరులో అందరికి చిరపరిచితులు. దీంతో కందుకూరు ప్రాంత రాజకీయ నాయకులు మాధవరావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.


పరిటాల మాధవరావు(ఫైల్)

పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి క్రీడా పోటీల ఎంపికలలో భాగంగా తేదీన ఈనెల 18న ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హై స్కూల్లో జిల్లా ఖోఖో జట్ల ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలేటివారిపాలెం విద్యార్థులు 17 ఏళ్ల విభాగంలో చప్పిడి అశ్విత, 14 సంవత్సరాల విభాగంలో చొప్పర లోకేష్,, ఈర్ల పూజిత రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనటానికి అర్హత సాధించారు. 19న కనిగిరి నియోజకవర్గం కంచర్ల వారి పల్లి లో జరిగిన జిల్లా కబడ్డి సెలక్షన్స్‌లో 17 సంవత్సరాల విభాగంలో మద్రి మని విష్ణు, 14 సంవత్సరాల విభాగంలో గూడూరు సంతోష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ త్వరలో కర్నూల్, మచిలీపట్నం లో జరగబోవు రాష్ట్రస్థాయి ఖో. ఖో,, కబడ్డీ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి ఇజక్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి ఐజక్ ను పలువురు అభినందించారు.

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని కోవూరు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టినట్లు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. మాధవరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలిపారు. దోమల నివారణకు పాగింగ్ కార్యక్ర మం కూడా చేపట్టామన్నారు. పంచాయితీ కార్యదర్శి సిహెచ్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



హత్యకేసులో నలుగురు నిందితులు అరెస్టు



ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం వేగూరు కాలువలో అక్టోబర్ 29న కనిపించిన గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసును కోవూరు పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు.అక్టోబర్ 29న పడుగుపాడు, లక్ష్మీనారాయణపురం సమీపంలోని వేగూరు కాలువలో ఓ వ్యక్తి శవం తేలియాడుతూ కనిపించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మీడియా, పోలీసు నెట్వర్క్ ద్వారా గుర్తింపు కోసం విస్తృత ప్రయత్నాలు జరిపారు.ఇదే మూడు వారాల దర్యాప్తు అనంతరం నవంబర్ 16న మస్తాన్ అనే తన స్నేహితుడు షాజహాన్ కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో మలుపు తిరిగింది. పోలీసులు చూపిన బట్టలు, ఫోటోలు చూసి మస్తాన్‌తో పాటు షాజహాన్ భార్య కూడా శవాన్ని ధ్రువీకరించారు.నిందితులపై సాక్ష్యాలను పటిష్టం చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిస్తున్నట్లు సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. త్వరలోనే చార్జీషీట్ దాఖలు చేసి, కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.నిందితులు చేజర్ల రాజా, షేక్ మస్తాన్‌వలి, జ్యోతి లిస్సి సభ్యుడు, యద్దల పెంచలయ్యలను పోలీసులు అరెస్టు చేసి కోర్టు కు హాజరుపరిచారు. ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పిఎస్ఐ గోవర్ధనగిరి, ఎస్ఐ అబ్దుల్‌రావు, ఎఎస్ఐ సత్యనారాయణ, కాని స్టేబుళ్ల సునీల్, మధుబాబు, శివప్రసాదులను ఎస్‌పి, డిఎస్‌పిలు అభినందించారని, రివార్డులకు సిఫార్సు చేసినట్లు అధికారులు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం 14వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిల్లకూరు ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఎస్‌సిసెల్ రాష్ట్ర సెక్రటరీ కొండా వెంకటేశ్వర్లు, యువ నాయకుడు నోటి వినయ్ కుమార్ రెడ్డి, బత్తల మాలకొండయ్య, చిల్లారు వెంకటేశ్వర్లు, చీర్ల మస్తానయ్య, చిల్లారు వెంకట రాకేష్, ఈదల మునెయ్య, భాజావలి, పర్వీన్, కల్పన, తోడేటి మణి, తాటిబోయిన సురేష్, చీర్ల శ్రీను, చిన్నిబోయిన మస్తానయ్య, బత్తల మనోజ్, సాజిద్, కప్పల పెంచలయ్య, మందాది రవీంద్ర, గోగుల మాల్యాద్రి, పార్లపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, రహీమ్, పచ్చిపాల సుబ్రమణ్యం, వెదుకూరు అనీల్, ఆది, హర్ష, మహేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా నష్టాన్ని వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు.

పద్యం తెలుగువారి సొత్తు..



ప్రజాశక్తి-మర్రిపాడు: ప్రపంచ భాషల్లో ఒక తెలుగు భాషలోనే పద్యం ప్రక్రియ ఉంటుందని, మరి ఏ ఇతర భాషల్లో ఉండదని అదే తెలుగువారికి మనం గర్వించదగ్గ విషయమని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. కన్నడ రాజైన శ్రీకృష్ణదేవరాయలే దేశభాషలందు తెలుగు లెస్స అని పలికారని గుర్తు చేశారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపిపి ప్రాథమిక పాఠశాల బాలురకు 5వ తరగతి విద్యార్థులకు గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో వేమన, సుమతి, తెలుగు బాల, తదితర శతకాల నుండి పద్య పఠనం పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని బాలసాహిత్యానికి చెందిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. 14వ జనవరిలోని ఎన్ఎం- 1 పరీక్ష బాలల దినోత్సవం సందర్భంగా వాయిదా పడటంతో గురువారం నిర్వహిస్తున్నందున వారోత్సవాల ముగింపు, బహుమతి ప్రధాన కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు మర్రిపాడు జెడిపి హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి నారాయణరావు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజాశక్తి-కోవూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కోవూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి జి. సురేంద్ర రెడ్డి వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం నిర్వహించగా భారీగా స్పందన లభించింది. గురువారం ముగింపు కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ-2 వై.వెంకటయ్య, జి.సోఫియా కేరమ్మ (జెడ్‌పిహెచ్ ప్రధానోపాధ్యాయులు), ఎస్కె.షాహనాపర్వీన్ (టీచర్), ఎ.గీతా మాధురి (టీచర్), ఎన్.జయ కుమారి (టీచర్), పిఎంఎస్ చంద్ర కుమారి (టీచర్), సిహెచ్. సులోచన (టీచర్), ఎన్.స్వాతి (టీచర్), డి.వి.సుబ్బమ్మ (పిఇటి), సునీత (టీచర్), సీనియర్ పాఠకులు రిటైర్డ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఆర్.సత్యనారాయణ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విజేతలకు బహుమతులను అందజేశారు.

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : సమాజంలో బాలల హక్కులపై అవగాహన కల్పించి, విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల బాలకార్మికులు బడిబయట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య రాజ్యసమితి 1989 నవంబర్ 20న ప్రపంచ బాలల హక్కుల దినోత్సవంగా ప్రకటించారు. బాలబాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి లక్షలేమన్ని చట్టాలు ఉన్నప్పటికి బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉందని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌరసంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. సమాజంలో బాల బాలికలను హోటల్లో గానీ, ఫ్యాక్టరీలో గానీ, షాపుల్లో గానీ, పని చేయించుకోవడం నేరమన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంచినప్పుడే, బాల బాలికలకు ఉన్నత విద్యను అభ్య సించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దాని కోసం మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం రెవెన్యూ సహాయకుల జిల్లా ప్రధాన కార్యదర్శి గడి ఓబులేసు ఆధ్వర్యంలో తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదని, జీతం పెరగకపోగా ధరలేమో ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. తమ సమస్యలపై రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులకు మొరపెట్టుకున్న కనికరించ లేదన్నారు. గత ప్రభుత్వం గ్రామ సహాయకులను అయోమయానికి గురిచేసి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.12 నుండి రూ.20వేల వరకు రికవరీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పాటై 16నెలలు గడచినా గ్రామ సేవకులను గురించి పట్టించుకోలేదని, నవంబర్ 24న ఆర్‌డిఒ కార్యాలయాల ముందు నిరసన తెలిపి, నెలాఖరులో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేయనున్నట్లు తెలియజేశారు. సమస్యలు పరిష్కారం కాని యెడల బంద్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న అటెండర్, విఆర్ఒ ఉద్యోగాలను భర్తీ చేసి నామినీలుగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సేవకుల మండల అధ్యక్షులు నానాజీ, ఉపాధ్యక్షులు సుబ్బారావు, కోశాధికారి శ్రీనివాసులు, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, మాజీ ఎంపిటిసి రంతు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న విఆర్‌ఎలు

కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు జాతీయ ఎక్సలెన్సీ అవార్డు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

72వ జాతీయ కోపరేటివ్ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రతిష్టాత్మక ఎక్సలెన్సీ అవార్డుని అందుకుని మరోకీలక మైలురాయిని నమోదు చేసుకుంది. జిల్లా స్థాయిలో అత్యుత్తమ సేవలు, రైతులకు నిరంతర సహకారం, పారదర్శక ఆర్థిక విధానాలను అమలుచేసినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గండవరపు అమర్నాథ్ రెడ్డికి మెమెంటో అందజేశారు. అవార్డు స్వీకరించిన అనంతరం అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే తమ తొలి లక్ష్యమని వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే విధంగా మరింత మంది రైతులకు చేరువై, బ్యాంకును నూతన శిఖరాలకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ గుర్తింపు బ్యాంకు సిబ్బందిలో ఉత్సాహం నింపగా, రైతుల్లో ఆనందం నెలకొంది.



కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోను అందుకుంటున్న అమర్‌నాథ్‌రెడ్డి

కృషి విజ్ఞాన కేంద్రంలో సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు

డి.ఎం.ఐ.ఒ. నీతి అయోగ్ డైరెక్టర్ మహ్మద్ జుబైర్ అలీ హష్మి గురువారం కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ప్రొఫెసర్ సుమతి క్రిషి విజ్ఞాన్ కేంద్రం చేపడుతున్న వివిధ కార్యకలాపాలను వివరించారు. ఆమె కె.వి.కె. లక్ష్యం, అమలు జరుగుతున్న ప్రాజెక్టులు, రైతులకు ఉపయుక్తమైన పలు కార్యక్రమాల గురించి స్పష్టంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా, డి.ఎం.ఐ.ఒ. డైరెక్టర్ ఆమోదిత గ్రామాన్ని పరిశీలన, మానిటరింగ్ కార్యక్రమం కోసం సందర్శించారు. గ్రామస్థాయిలో కె.వి.కె. చేపడుతున్న విస్తరణ కార్యకలాపాల నిజమైన అమలు పరిస్థితులు అవి రైతులకు కలిగిస్తున్న ఉపయోగాన్ని అర్థం చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామ సందర్శన సమయంలో ఆయన రైతులు, స్వయం సహాయక బృందాల మహిళలు, యువత, స్థానిక ప్రతినిధులతో మాట్లాడి వారి వ్యవసాయ పద్ధతులు, సవాళ్లు, అభివృద్ధి అవసరాలపై సమాచారం సేకరించారు. గ్రామంలో అమలు చేస్తున్న కె.వి.కె. కార్యకలాపాలను ఆయన పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై శిక్షణ కార్యక్రమాలు, పంట సాగులో ఉత్తమ పద్ధతులను చూపే పద్ధతి ప్రదర్శనలు, వాతావరణ అనుగుణ వ్యవసాయం, పోషణ జీవనోపాధి మెరుగుదలపై అవగాహన కల్పించే గుంపు చర్చలు ఉన్నాయి. ఈ కార్యకలాపాలను ఆయన పరిశీలించి, కె.వి.కె బందం ప్రజలతో అనుసరిస్తున్న భాగస్వామ్య దృక్పథాన్ని ప్రశంసించారు. వ్యవసాయం, ఉద్యానవనం శాఖల అధికారులతో, రైతులతో సమావేశమై వివిధ పథకాల సమన్వయం, ప్రభుత్వ కార్యక్ర మాల సమగ్ర ప్రభావంపై చర్చించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపు మరియు గ్రామీణ జీవనోపాధి మెరుగుదలకు నిరంతర మానిట రింగ్, రైతు-కేంద్రిత జోక్యాలు, సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా వ్యాప్తి చేయడం అత్యంత అవసరమని సూచించారు.



మాట్లాడుతున్న నీతిఅయోగ్ డైరెక్టర్

23న పూజా కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అలఘనాథ స్వామి ఆలయ కళ్యాణ మండపంలో 23న అయ్యప్పస్వామి పెద్దపూజ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం మణికంఠ సేవా సమాజం సభ్యులు తెలిపారు. గురుస్వామి బుజ్జిరెడ్డి ఆధ్వర్యంలో ఈ పెద్దపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం అభిషేకాలు, పూజ, భజనలు నిర్వహించి అనంతరం భిక్ష ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివరాలకు చెర్లో శ్రీనివాసులు రెడ్డి 9490462499, కంది చంద్రారెడ్డి 9030 808009 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



లక్షదీపోత్సవంలో 'దువ్వూరు' కుటుంబం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకొని శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని టిడిపి యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని, ఇందుకూరుపేట మండలంలోని మైపాడులో వెలసి ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి సమేత ప్రసన్న విశ్వేశ్వర స్వామి ఆలయంలో లక్షదీపోత్సవం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దువ్వూరు కళ్యాణ్‌కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని పుంజుల సేవలో పాల్గొన్నారు. తరువాత ఆలయంలో నిర్వహించిన సహస్ర దినోత్సవం కార్యక్రమాన్ని కళ్యాణ్‌రెడ్డి ప్రారంభించి దీప ధ్వజారోహణ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కనుపూరు సులోచనమ్మ, ఇఒ తాత శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ కనుపూరు సురేంద్ర, మత్స్యకార నాయకులు పామంజి నరసింహ, ఎంపిటిసి సభ్యులు గంపల సుబ్రహ్మణ్యం, శ్రీ చాముండేశ్వరీ అమ్మవారి ఆలయ చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, అమ్మా హెచ్చరి అదినేత దుగ్గా శంకర్ రెడ్డి, ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆదినారాయణ రెడ్డి స్మారక అవార్డు ప్రదానం

ప్రజాశకి కావలి : దేశంలో రక్తకొరత నివారించేందుకు యువత కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కావలి రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్‌లో అజ్ఞాత రక్తదాత ఆదినారాయణ రెడ్డి స్మారక పురస్కార ప్రదానోత్సవం జరిగింది. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ వంటి రక్తదానాన్ని ప్రోత్సాహించే సంస్థలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించడంతో పాటు, రక్తదాతలకు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు ఇచ్చి ప్రోత్సాహించాలని ఆయన వివరించారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, ప్రాణదాతలైన రక్తదాతలను ప్రోత్సాహించేందుకు, ఈ సంవత్సరం నుండి అజ్ఞాత రక్తదాత కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి పేరుతో విశిష్ట రక్తదాత పురస్కారం ప్రారంభించామని, ఈ పురస్కారాన్ని ప్రతీ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ రక్తదాతకు అందజేస్తామని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో అత్యధిక సార్లు రక్తదానం (ప్లేట్ లెట్స్, ప్లాస్మా మినహాయించి) చేసిన కోవూరుకు చెందిన దేవిరెడ్డి సురేష్ రెడ్డిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆదినారాయణ రెడ్డి కుమారుడు, రక్తదాత అయిన కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్‌చైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్న కుమార్, నల్లిపోగు ప్రణీత్, జనిగర్ల మనోహర్, కన్వీనర్లు జి.హరినాథ్, యస్ స్వర్ణలత, బి రజిని, నెల్లూరు రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ కాలికి శ్రీహరి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గోసల గోపాల్ రెడ్డి, పూనూరు మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్లో ఎంఎల్‌సి బీద పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు, ఇసుకపల్లి గ్రామ పంచాయతీలోని జెడ్‌పి హైస్కూల్‌ను శుక్రవారం ఎంఎల్‌సి బీద రవిచంద్ర పరిశీలించారు. స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఎంఎల్‌సికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. విద్యార్థులు ఉపయోగించే తరగతి గదులు, ల్యాబ్‌లు, వసతులు, వంట గది, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన సమగ్రంగా పరిశీలించి 2027 జూన్‌లో జెడ్‌పి హైస్కూల్‌ను పూర్తిస్థాయి మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయడానికి దాతల సహకారంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. రూ.6,7 కోట్ల నిధులతో పాఠశాలను కార్పొరేట్ స్థాయి మోడల్ స్కూల్‌గా తీర్చిద్దడానికి 20నూతన గదులు నిర్మాణానికి రూ.4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. 3ఎకరాల విస్తీర్ణంలో ప్లే గ్రౌండ్, ఆడిటోరియం, ఆధునిక వంటశాల, బాల-బాలికల వేర్వేరు భోజనశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీద మస్తాన్ రావు రూ.25లక్షలతో ఎంపి నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ తరగతులు విద్యార్థుల కోసం సిద్ధం చేశామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్, ఇస్కపల్లి పంచాయతీ సర్పంచ్ రంజిత్, పలగాటి శ్రీనివా సులు రెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, గోగులపల్లి పంచాయతీ సర్పంచ్ ఆట తిరుమల, కాళహస్తి వెంకటేశ్వర్లు, ఇందుపూరు పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణ, రాజేంద్ర, ఎంపిడిఒ రజనీకాంత్, డిఎస్ఆర్ ట్రస్ట్ మేనేజర్ అనిల్, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ, మునిరాజు, టిడిపి నాయ కులు, హైస్కూల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న నాయకులు

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

జమాతే ఇస్లామీ హింద్, కావలి శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 21 - 30వరకు నిర్వహించనున్న పొరుగువారి హక్కుల ఉద్యమాన్ని కావలిలో ఉద్యమ కన్వీనర్ జనాబ్ సయ్యద్ జిలాని భాషా గురువారం పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంచించుకు పోతున్న మానవ సంబంధాలు పెంపొందించుటకు, ఏకాంత జీవితానికి అలవాటు పడుతున్న ప్రజల్లో పరస్పర మానవ సంబంధాలు పెంచడానికి, ప్రజలలో సామాజిక చింతన కలిగించడానికి జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 తేదీల మధ్య "పొరుగువారి హక్కుల ఉద్యమం" నిర్వహిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలు, ఇచ్చిపుచ్చుకునే పూర్వ సాంప్రదాయాలు పరస్పర సహాయ సహకారాలు, అన్యోన్యతలు కలిగించడానికి వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని పోతామని, ఖురాన్ తాకీదు చేసిన, ప్రవక్త ప్రవచనాల్లో ఉద్బోదించిన పొరుగువారి హక్కులు బాధ్యతగా స్వీకరించమని ముస్లిం సమాజాన్ని కోరుతామని తెలిపారు. కార్యక్రమంలో జమాతే సభ్యులు, కార్య కర్తలు మహమ్మద్ ముస్లిం, బాషా, చాంద్‌బాషా, ఫాతిమ, నూర్ జహన్, బుష్రా పాల్గొన్నారు.

ఆదినారాయణ రెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి-కావలి

కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి 44వ వర్ధంతి కార్యక్రమాన్ని కావలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు వైసిపి సిఇసి సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి ఏరియా హాస్పిటల్ రక్తదాన శిబిరం, పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఆయన సతీమణి శివప్రియ స్వయంగా రక్తదానం చేయడం విశేషం. ఆయన అభిమానులు, వైసిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో 150మంది ఉత్సాహంగా రక్తదానం చేశారు. అనంతరం, పేదల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి, తన తండ్రి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి ఆయన, అభిమానులు, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



రక్తదానం చేస్తున్న కాటంరెడ్డి

పరిసరాల పరిశుభ్రత

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన రెండు ఎన్.ఎస్.ఎస్.యూనిట్ల ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంపులో భాగంగా రెండో రోజు కావలి శివారులోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో మరియు కావలి చెరువు సమీపాన ఎస్‌టి కాలనీలో పరిసరాలు - పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.నాగేశ్వరరావు, ఎస్.కె. అయూబ్ అహ్మద్ పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, అధ్యాపకులు, కాలనీవాసులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఇంజినీర్లు..

ప్రజాశక్తి-జలదంకి



తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నియమితులైన ఇద్దరు ఇంజినీర్లు కావడం విశేషం. ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ పదవుల పందేరంలో కీలకమైన పదవులకు విద్యావంతులను పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ నియమించారు. ఇదివరకు రాజకీయ పరిజ్ఞానం అంకిత భావం ఉన్న అనుభవజ్ఞులైన నాయకులను ఈ పదవులకు ఎంపిక చేసేవారు. విద్యావంతులైన యువకులకు ఈ పదవుల్లో చోటు దక్కేది కాదు. అయితే జిల్లాలో యువ ఎంఎల్‌ఎగా పేరుపొందిన కాకర్ల సురేష్ ఈసారి పార్టీ పదవుల్లో విద్యావంతులకు యువకులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. మండలంలోని చామదల గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ మునగాల తిరుమలరెడ్డి మండల అధ్యక్షుడు కాగా, అన్నవరం ఎస్‌సి కాలనీకి చెందిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ వేల్పుల వేణుగోపాల్ మండల ఉపాధ్యక్షుడుగా నియమించబడ్డారు. ఈ ఇద్దరి ఎంపిక మండలంలో చర్చనీయాంశంగా మారింది. అనుభవం వయసు లేని వారు ప్రజలకు ఏం మేలు చేస్తారని పార్టీ సీనియర్లు పెదవి విరుస్తారనే వదంతులున్నాయి. అసలే గ్రూపుల పోరుతో వేరు కుంపట్లతో రగులుతున్న పార్టీని ఎలా ముందుకు నడిపిస్తారనే విమర్శలున్నాయి. అందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా తామేమీ విమర్శలకు తక్కువ కాదంటూ వంత పాడుతున్నారు. ఇక్కడ అనుమానాలకు విమర్శల నివృత్తికి ధీటైన సమాధానం ఇచ్చేందుకు ఎంఎల్‌ఎ నూతన వరవడికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. విద్యావంతులైన యువకులైతే పేరు ప్రతిష్ఠల పరువు పంచెలో ముందుంటూనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టపడి పని చేస్తారనే కృత నిశ్చయంతో [illegible] ఉన్నట్లు ప్రచారం ఉంది. యువకలైతేనే ప్రజా మన్ననలు పొంది ఈ మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురాగలరనే ఆశయంతో ఎంఎల్‌ఎ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ వారు చర్చించుకుంటున్నారు. టిడిపి మండల అధ్యక్ష పదవి పొందిన మునగాల తిరుమలరెడ్డి గతంలో మండల యువత అధ్యక్షులుగా పని చేశారు. పార్టీ పటిష్టత కోసం యువకుల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసి అందరి మన్ననలు పొందారు. అలాగే పార్టీ ఉపాధ్యక్ష పదవికి ఎంపికైన వేల్పుల వేణుగోపాల్ కూడా గతంలో ఈ మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులుగా పని చేశారు. అప్పట్లో ఎన్నోయేళ్లుగా పరిష్కారానికి నోచుకోని తిష్టవేసిన ఎస్‌సి కాలనీలోని సమస్యలను ఎంఎల్‌ఎ ద్వారా పూర్తి చేయించి ఎస్‌సి నాయకుల్లో ప్రత్యేక గుర్తింపును పొందాడు. దాదాపు మూడు దశాబ్దాలుగా అరుంధతీయవాడ మెడపై కత్తిలా వేలాడుతున్న 11 కెవి విద్యుత్ వైర్ల మార్గాన్ని మార్చేవిధంగా ఏర్పాట్లు చేయించి అరుంధతీయుల సమస్యను పరిష్కరించారు. అలాగే మండలంలోని చిన్నక్రాక ఎస్‌సి కాలనీలో దశాబ్దాలుగా వెంటాడుతున్న విద్యుత్ సరఫరా అంతరాయం నివారించాడు. ఇలా మండల స్థాయిలో పెద్దపెద్ద సమస్యలే కాక చిన్నచిన్న సమస్యలను ఎంఎల్‌ఎ సహకారంతో పరిష్కారం అయ్యేలా కృషి చేసి ఎస్‌సిల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యావంతులైన ఎస్‌సి యువకులకు వారి విద్యార్హతలను బట్టి తగిన ఉద్యోగ వ్యాపార అవకాశాలు కల్పించేలా ఎంఎల్‌ఎ ద్వారా కృషి చేశారు. ఈ మండల రాజకీయ పరిస్థితులపై లోతుగా ఎంఎల్‌ఎ అధ్యయనం చేసినట్లు సమాచారం. మండలంలో కంచుకోట లాంటి పార్టీ బీటలు వారడానికి బలహీన పడడానికి [illegible] పురమేననే ప్రచారం ఉంది. దాన్ని చక్కదిద్ది పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో ఎంఎల్‌ఎ వినూత్న వ్యవహారలకు శ్రీకారం చుట్టినట్లు ప్రచారం ఉంది. అందులో భాగంగానే విద్యావంతులైన యువకులకు ముఖ్యంగా ఇంజనీర్లకు పార్టీ పదవుల్లో స్థానం కల్పించాలని ప్రచారం ఉంది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.
A.C.P. NO : 46 OF 2025

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KKPT04J-13, KPHB Branch,
...DISPUTANT
AND
Mr. P. SUDHAKAR & OTHERS
...OPPONENTS

To,
1. Mr.Sudhakar Punnepalli,S/O. Ramana iah, Aged About : 41 Years,Occ:Asst Branch Manager Cs 10083shriram Chit Funds Pvt Ltd Sullurpet.R/O D. No.3-3-111, Agraha ram,Near Navodaya E Mh Schoo,Naidupeta , Tirupathisri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India,
2. Mr.Potluru Subba Rao, S/O. Polaiah, Aged About:56 Years, Occ: Office Subordinate 14390656 Govt Of Andhra Pradeshmandala Praja Parishad Dtirupathiovarav Satram. R/O D No 4- 282 A, Akkarapaka, Krishna Puram, Doravarisathram, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India – 524123
3. Mr.Pala Suresh Babu, S/O. Bhaskara Rao, Aged About :53 Years, Occ: Sr.Social Security Assistant Sp180571047110196 Govt Of India Employees Porovident Fund Organasation .R/ O:D. No.4- 4-118, Bapuji Colony, Teachers Colony, Sullurpet Tirupathisri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India,
4. Mr.Hari Krishna Punnepalli,S/O.Venkateswarlu,Aged About :29 Years,Occ: Digital Asst1481059govt Of Andhra Pradeshpanchayat Raj Dept.R/O:D3-32. No. Pallempadu Village,Yekollu Dv Satram, Tirupathisri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India,
5. Mr.Pelluru Sailaja,W/O. Sudhakar,Aged About :39 Years,Occ: Teacher00navodaya Emh School Agraharamnaidupet,Tirupathi.R/O:D.No.33-111. Agraharam.,Near Navodaya Emh Schol, Naidupet, Tirupathisri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 1,48,263/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 02-12-2025 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
J.SRINIVAS REDDY
Advocate,
Hyderabad..

CHANGE OF NAME

I, PERAM SUBRAHMANYAM (Old Name), Resident of D.No.27-7-634,Saraswathi Nagar, A.C.Nagar, Nellore, SPSR Nellore District, (A.P) hereby declare that I have changed my name as
PERAM SUBRAMANYAM
(New Name)
S/o PERAM DURVASULU NAIDU
Henceforth, I will be known as
PERAM SUBRAMANYAM

In the Court of the Principal Senior Civil Judge : Nellore
I.A.No. 94 / 2025
O.S.No. 170 / 1998

Mohamuda Begum - Petitioner / 1st Defendant
Vs
1. Md. Dilbar Sultana
and 6 others - Respondents / Defendants

Notice

To,
R1. Md. Dilbar Sultana,
W/o **Md. Rafiuddin Ahemed @ Jilani Basha,**
Residing at Venkatachalam,
Venkatachalam Mandalam, Nellore District.
R2. Md. Thajuddin, S/o **Hussin,**
Residing at D.No.21/410, Janda Street,
Nellore-1.

పై నెంబరున పిటిషనరు/ 1వ ప్రతివాది పై తెలిపిన కోర్టులో ఫైనల్ డిక్రీ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్‌కె.మహబూబ్ బాషా, బి.కాం, బి.ఎల్.,
పిటిషనరు / 1వ ప్రతివాది తరపు అడ్వకేట్,
నెల్లూరు.

PUBLIC NOTICE

That my client Smt. Bukkaraju Sivamma W/o Venkata Subbaraju, residing at Nellore City, informing that my client purchased the property from Sri. Panuganti Janardhan through Registered Sale Deed No. 7664/2010, dated 30.12.2010. That the said Sri. Panuganti Janardhan purchased the property from Smt. Rapuru Sampoorna through Registered Sale Deed No. 1268/2009, dated 28.03.2009. That the said Smt. Rapuru Sampoorna purchased the property from Sri. Kalamsetty Srihari through Registered Sale Deed No. 13811/2003, dated 24.11.2003. That the said Sri. Kalamsetty Srihari got the property from Smt. Kalamsetty Ramanamma through Registered Sale Deed No. 6798/1999, dated 27.10.1999 and rectified this document through Registered Rectification Deed No. 13614/2003, dated 17.11.2003. That the said Smt. Kalamsetty Ramanamma purchased the property from 1) Sri. Mummadi Hemadri 2) Sri. Mekala Nandaiah through Registered Sale Deed No. 462/1983, dated 02.02.1983. That the said Smt. Bukkaraju Sivamma was travelling from his house to Nawabpet Shadi Manzil to take xerox copies at the same time he lost his original link document Registered Rectification Deed No.13614/2003, dated 17.11.2003, which is situated at Nellore Bit-II Area, Nellore Municipal Corporation Limits, S.P.S.R. Nellore District. Then immediately he made searches in and around the locality, but in Vain. If anyone gets the above said documents, please return the same to my client or to the address given below.

SCHEDULE

S.P.S.R. Nellore Registration District, Stonehousepet Sub-Registrar Office, Nellore Municipal Corporation Limits, Nellore Bit-II Area, Krishna Nagar, Patta No. 49, Sy. No. 431 of land consisting Ac. 1.66 cents of land, in it Ward No. 2, Door No. 570 of House Northern side, 1 st Item: 11 ankanams 68 sq. ft or 79.896 sq. mts of vacant site **bounded by:- East :** House Wall of Sandrapalli Venkatamma – Dimension in this Direction – 33'-6" **South :** House, Site of Kalamsetty Srinivasulu to some extent, 2 nd Item Joint Passage Site mentioned below to some extent – Dimension in this Direction – 23'-9" **West :** House of Arigela Lakshmamma – Dimension in this Direction – 39'-0" **North :** Site of Sadu Satyam, Prasad – Dimension in this Direction – 23'-9" Within these boundaries an extent of 11 ankanams 68 sq. ft or 95.55 sq. yards of vacant site and including with all easement rights appurtenant thereto. 2 nd Item: Joint Passage Site **bounded by:- East :** House Wall of Sandrapallis Venkatamma – Dimension in this Direction – 34'-0" **South :** Road – Dimension in this Direction – 3'-0" **West :** House of Kalamsetty Srinivasulu – Dimension in this Direction – 34'-0" **North :** 1 st Item Property mentioned above – Dimension in this Direction – 3'-0" Within these boundaries an extent of 102 sq. ft, in it an undivided extent 51 sq. ft or 5.66 sq.yards of site Above two items totaling to 12 ankanams 47 sq. ft or 101.22 sq. yards of vacant site and including with all easement rights appurtenant thereto.

S.V. Vijaya Lakshmi, M.Com, B.L.,
Advocate
D.No.20-1-189, 1 st Floor, Potti Sriramulu Statue Centre, Mulapet, Nellore – 524003
Ph: **9866022728, 2306263**

In the Court of the Senior Civil Judge : Gudur
O.S.No. 15 / 2024

Gorantla Rajasekhar - Plaintiff
Vs
1. Pasumarthy Satish Kumar
and 4 others - Defendants

Notice

To,
D3. K.V.R. Prasad,
S/o **Kandra Venkata Subbaiah,**
Chavatapalem Village, Venkatachalam Mandal, SPSR Nellore District.
D4. Muppalla Sundar Raju,
S/o **Narasimha Raju,**
D.No. 26/525, 1st Lane, Z.P S.School, Nellore.
D5. Bandi Bhaskar Reddy,
Sai Kuteer Apartments, Flat No.404,
2nd Lane, Magunta Lay out, Nellore.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తికి సంబంధించి పర్మినెంట్ ఇంజక్షన్ మరియు ప్రతివాదుల నుండి నష్టపరిహారములు, వడ్డీలతో ఖర్చులు ఇప్పించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.రవీంద్ర రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Senior Civil Judge : Gudur
I.A.No. 67 / 2024
O.S.No. 15 / 2024

Gorantla Rajasekhar - Petitioner / Plaintiff
Vs
1. Pasumarthy Satish Kumar
and 4 others - Respondents / Defendants

Notice

To,
R3. K.V.R. Prasad,
S/o **Kandra Venkata Subbaiah,**
Chavatapalem Village, Venkatachalam Mandal, SPSR Nellore District.
R4. Muppalla Sundar Raju,
S/o **Narasimha Raju,**
D.No. 26/525, 1st Lane, Z.P S.School, Nellore.
R5. Bandi Bhaskar Reddy,
Sai Kuteer Apartments, Flat No.404,
2nd Lane, Magunta Lay out, Nellore.

పై నెంబరున పిటిషనరు /వాది పిటిషన్ షెడ్యూలు ఆస్తికి సంబంధించి టెంపరరీ ఇంజక్షన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, సదరు కోర్టు వారు టెంపరరీ ఇంజక్షన్ ఉత్తర్వులు ఇచ్చి వున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.రవీంద్ర రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.



12 అజెండాలకు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

12 అజెండాలకు కౌన్సిలర్లు ఏకగ్రీవ ఆమోదం తెలిపినట్లు మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన గురువారం సాధారణ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌన్సిల్ సాధారణ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 12 అజెండాలు ప్రవేశ పెట్టగా కౌన్సిలర్లు అందరూ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా ఆమోదిం చారన్నారు. మున్సిపల్ పరిధిలో డివైడర్ పై అనుమతి లేకుండా ఎటువంటి ఫ్లెక్సీలు కట్టకూడదన్నారు. కార్యక్రమంలో కమి షనర్ డి. బాలకృష్ణ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకు మార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-దగదర్తి: శుభ్రత పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌లకు ఉప సర్పంచులకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఏర్పాటు చేయాలని వారన్నారు. వాటికోసం ప్లాస్టిక్ డబ్బులను పంచాయతీ కార్యదర్శులు ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట: కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా బోగోలు మండలం విశ్వనాధ రావుపేట పంచాయతీ రామిస్వామి పాలెం గ్రామంలో శ్రీ జ్ఞాన ప్రసున్నాంబ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ నిర్వాహకులు బత్తుల రవిచంద్ర ఆధ్వర్యంలో గురువారం అర్చకులు వేదగిరి ఆంజనేయ వరప్రసాద్, వేదగిరి నరేష్ అర్చకులు రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం ప్రత్యేక పూజ కార్యక్ర మాన్ని నిర్వహించారు.

నేడు ప్రపంచ మత్స్యకార దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచం మత్స్య కారు దినోత్సవం టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అందరూ మత్స్య కారులు, సహకార సంఘ ప్రెసిడెంట్లు, సభ్యులు, ఆక్వా రైతులు, బోటు యజ మానులు మత్స్యరంగంతో అను బంధం ఉన్న ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.

సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-సంగం: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, డైరెక్టర్ పిట్టు పట్టాభిరామిరెడ్డి 72వ అఖిల భారత సహకార వారోత్స వాలను ఘనంగా నిర్వహిం చారు. సహకార వారోత్సవాల సంద ర్భంగా జాతీయ జెండాను ఆవిష్క రించి.. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి శశిధర్, టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, ఇన్‌ఛార్జ్ సిఇఒ బాలకృష్ణ, ఎస్‌ఐ రాజేష్, నీటి సంఘం అధ్యక్షులు షేక్.బాబు, రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను పునఃప్రారంభించండి సారూ..



బాత్‌రూములకు తలుపులేని దృశ్యం



హాస్టల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సైదాపురం

గతంలో హాస్టల్లో సీటు కావాలంటే తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు. ప్రస్తుతం ఇందుకు అనేక కారణాలున్నాయి. హాస్టళ్లల ప్రధానంగా కనీస సదుపాయాలు కరువయ్యాయి. అరకొర వసతులతో హాస్టల్ నడుస్తుంది. భవనం పాతబడిపోవడం, నాణ్యమైన భోజనం అందకపోవడం, మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం, వార్డెన్, వాచ్మెన్, స్థానికంగా ఉండటం లేదని విమర్శలున్నాయి. రోజురోజుకు హాస్టళ్లపై తల్లిదండ్రులకు నమ్మకం తగ్గుతుంది..దాంతో పేరెంట్స్ విద్యార్థులను హాస్టళ్లకు పంపించడం లేదు. దీన్ని సాకుగా చూపిస్తూ హాస్టళ్లను మూసి వేస్తున్నట్టు తెలుస్తుంది. గతంలో మండల కేంద్రంలో రెండు బీసీ హాస్టల్స్ ఉండేవి. అందులో ఒక భవనం శిథిలా వస్థకు చేరడంతో విద్యార్థులు లేకపోవడంతో ఒక హాస్టల్ ని మూసివేశారు. బస్టాండ్ సెంటర్‌లో గత 30 సంవత్సరాల నుంచి బీసీ హాస్టల్‌లో వందలాది మంది విద్యా ర్థులకు నిలయంగా మారింది. ప్రస్తుతం విద్యార్థులు తక్కువగా ఉన్నారని కుంటి సాకుతో నాలుగు రోజుల నుంచి హాస్టల్ మూసివేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులతో కలిసి హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ మండలంలోని చుట్టుపక్కల 31 గ్రామ పంచాయతీలకు ఈ హాస్టల్ విద్యార్థులకు నిలయమన్నారు. ఇలాంటి హాస్టల్ ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు విద్య వ్యవస్థని ప్రయివేటీకరణ చేసే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. హాస్టల్‌లో సుమారు 15 మంది విద్యార్థులున్నారు.ప్రభుత్వం దుర్మార్గంగా హాస్టల్ మూసివేయడంతో విద్యార్థులందరూ రోడ్డున పడ్డ పరిస్థితి వచ్చిందన్నారు. మూసివేసిన హాస్టల్ ని తిరిగిపునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఆటో యూనియన్ నాయకులు కుంచం రత్నగిరి, సిఐటియు నాయ కులు పాల్గొన్నారు.

రమణమూర్తికి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని పే డూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ పి.వి రమణమూర్తికి ఉత్తమ సీఈఓ అవార్డు దక్కింది. కలెక్టర్ హిమాన్షు శుక్ల అవార్డు ను గురువారం రమణ మూర్తికి అందజేశారు. 72వ అ ఖిలభరత సహకార వారోత్సవాల ముగింపు సందర్భం గా కలెక్టర్ కార్యాలయం తిక్కన భవన్ లో రమణ మూర్తికి ఉత్తమ సమర్ధవంతంగా నిర్వహించడంలో రమణమూర్తి తీసుకొన్న చర్యలు, చొరవ అటు అన్నదా తలు, ఇటు అధికారుల అభినందనలు అందుకున్నా. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుం డా ధాన్యం కొనుగోలు విషయంలో నిర్దేశించిన సగటు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేసే విషయం లో ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖధికారి బి. గురప్ప, డీసీఏఓ కె. తిరుపాల్ రెడ్డి, ఎన్డీసీసీబీ సీఈఓ శ్రీ నివాస రావు, ఎల్సీఓ కె. వెంకటేశ్వర్లు, పిఏసీఎస్ సీఈ ఓలు, సహకార శాఖ సిబ్బంది, పాల్గొన్నా రు.



సీఈఓ అవార్డును కలెక్టర్ హిమాన్షు శుక్లా అందజేశారు. వరి ధాన్యం కొనుగోళ్లను

అన్నదాత సుఖీభవ నిధులు జమ

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని రైతులకు పిఎం కిసాన్ 21విడత 5534మంది రైతులకు కోటి 1068 రూపాయలు, అన్న దాత సుఖీభవ రెండవ విడత 6391మంది రైతులకు రూ.3కోట్ల 14వేల 550 రైతుల ఖాతాలలో జమ అవుతున్నట్లు మండల వ్యవసా యాధికారిణి ఎన్ కవిత తెలిపారు. వారం రోజుల పాటు రైతుల ఖాతాలలో జమ అవుతుంటాయన్నారు. రైతులు తమ బ్యాంక్ ఖాతాకు రాలేదని అధైర్య పడవద్దన్నారు. మొదటి విడతలో జమ అయిన రైతులకు వస్తాయన్నారు.బ్యాంక్ ఖాతాలో జమకాని రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు సంవత్సరానికి రూ.20వేలు ఇస్తామని చెప్పిందని, అర్హులైన రైతులు గ్రామ సచివాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి ఆన్‌లైన్‌లో కౌలు రైతు కార్డులను పొందవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో కౌలు రైతుకార్డు డేటా ఆధారంగా ప్రభుత్వంజమ చేసే అవకాశం ఉందన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

కావలి మండల పరిధిలో ఆముదాలదిన్నె గిరిజన కాలనీలో గురువారం వయో వృద్ధులకు రక్షణ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఇసకల సాయి ప్రసాద్ మాటాడుతూ వయోవృద్ధులను, తల్లిదండ్రులను తమ పిల్లలు నిర్లక్ష్యం చేసిన, లేదా వారి ఆస్తులను అక్రమంగా పొందిన, వారిని అనాథలు చేసిన వారిపై వయోవృద్ధుల రక్షణం చట్టం కఠిన చర్యలు తీసుకొంటుదని తెలిపారు. కావలి మండల న్యాయ సేవాధికారిక ఛైర్మన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబరు, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబరు ఎం.మాలకొండారెడ్డి వివరించారు. అలాగే దానిపై ప్రభుత్వాలు విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వృద్ధులను, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, చట్ట పరమైన శిక్షలుంటాయని, అలాగే పేదవారు, వృద్ధులు మండల న్యాయసేవాధి కారిక సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అక్కడ వున్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ కాలనీలోని పిల్లలు అందరిని బడికి పంపించాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని సాయిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో యలంపల్లి రమణయ్య, వెంకమ్మ, యల్లంపల్లి చెంచమ్మ, శాంతమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు దారుణం

పజాశక్తి-ఎఎస్‌పేట

వైసిపి నాయకుల అక్రమ అరెస్టులు దారుణమని ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలో గురువారం వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి రమేష్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ప్రజాస్వామ్య పద్ధతిలో బలమైన వాదన వినిపిస్తుండడంతో, తట్టుకోలేని కూటమి ప్రభుత్వం వారు, వెంకటరెడ్డి వాదనలను, విమర్శలను తట్టుకోలేక, నియంతృత్వ పోకడలతో అరెస్ట్ చేయించారు. వెంకట రెడ్డి అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని పత్రికా ముఖంగా తెలియజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కార్మూరి వెంకట్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని తెలియజే శారు. కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





వైద్య సేవలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని మెడికవర్ వైద్యశాలలో ప్రపంచ ప్రీ మేచ్యూరిటీ దినోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ వైద్యశాల నియోనటాలజిస్ట్ డాక్టరు జి.వెంకట సురేష్ మాట్లాడుతూ నెలలు నిండకుండానే (37 వారాలకు ముందే) జన్మించే శిశువుల ఆరోగ్యం, రిస్కులు అవసరమైన వైద్యసేవలపై అవగాహన పెరగాలని సూచించారు. "ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 13 మిలియన్ల శిశువులు నెలలు నిండకుండానే జన్మిస్తున్నారన్నారు. భారతదేశం ఈ సంఖ్యలో గణనీయంగా నిలు స్తోందన్నారు. ఇలాంటివారి అవయవాలు పూర్తిగా అభివద్ధి చెందకపోవడంతో పలువురు శిశువులు ప్రత్యేక వైద్య సహాయం అవసరమైన పరిస్థితుల్లో ఉంటారని వివరించారు.

జోగి రమేష్‌తో ములాకత్

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నెల్లూరు సెంట్రల్ జైల్లో గురువారం మాజీ మంత్రి జోగి రమేష్ ను ఉమ్మడి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డ, మాజీ మంత్రి ఎల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ములాకత్ అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేష్ ను కలిసి వారు పలు విషయాలు చర్చించారు. అనంతరం కాకాణి మాట్లాడుతూ ఎలాంటి తప్పు చేయని జోగి రమేష్ జైల్లో ఎంతో ఉత్సాహంగా ఉన్నారని త్వరలోనే ఆయన తన నిర్దోషితత్వాన్ని నిరూపించుకొని జైలు నుంచి బయటకు వస్తారని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జోగి రమేష్ ఎంతో ధైర్యంగా ఉత్సాహంగా ఉన్నారని, జగన్మోహన్ రెడ్డి తో కలిసి పోరాడే క్రమంలో ఇలాంటి అక్రమ కేసులు ఎన్నిటినైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని జోగి రమేష్ చెప్పారన్నారు. .కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

పున్నూరులో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా పున్నూరు గ్రామంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం బిఎస్‌సి అగ్రికల్చర్ విద్యార్థులు ఏడు రోజులపాటు ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహించారు. శిబిరం సందర్భంగా గ్రామంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో విద్యార్థులు మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూధన్, రాజేష్, వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-జలదంకి : విజ్ఞాన భాండా కార్యాలయం గ్రంథాలయాలు సమాజ ఉన్నతికి దారి దీపాలు లాంటివని వక్తలు పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథలయ వారోత్సవాలు జలదంకలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎం.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 14వ తేదీ శుక్రవారం ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నాటితో ముగిశాయి. ఈ సందర్భంగా వారు గ్రంథాలయ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.